వరదొస్తే ప్రయాణం నరకమే



గుడితండా పరిధిలోని పలుగుట్ట లోలెవల్ వంతెన

- లోలెవల్ వంతెనతో ఇబ్బందిపడుతున్న తండావాసులు
- నూతనంగా నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి

రాజంపేట: వానా కాలంలో గుడితండా గ్రామ పంచాయతీ పరిధిలోని లోలెవల్ వంతెనపై నుంచి వెళ్లాలంటే స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికే పలుగుట్ట వాగు నీరు లోలెవల్ వంతెనపైకి వస్తోంది. భారీ వర్షం కురిస్తే కొండాపూర్‌కు గుడితండాల మధ్య రాకపోకలు నిలిచిపోతున్నాయి. గుడితండా ప్రజలు దశాబ్దాల కాలంగా నూతన వంతెన నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా లోలెవల్ వంతెనపై నీరు ఉధృతంగా ప్రవహించడంతో గుడితండాకు కొండాపూర్ గ్రామాలకు రాకపోకలు కూడా నిలిచిపోయాయి. గుడితండా ప్రజలు కొండాపూర్ గ్రామానికి రాకపోకలు కొనసాగించాలంటే ఈ పలుగుట్ట లోలెవల్ వంతెన రోడ్డు గుండా వెళ్లాల్సి ఉంటుంది. ఎవరికైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే వారిని కొండాపూర్, ఇతర గ్రామాలకు చేర్చాలంటే కత్తిమీద సామే అని చెప్పాలి. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి నూతన వంతెన నిర్మాణం చేపట్టాలని తండావాసులు కోరుతున్నారు.

త్వరగా మంజూరు చేయాలి

గుడితండా జీపీ పరిధిలోని లోలెవల్ వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మాణం చేపట్టాలి. వర్షాకాలంలో లోలెవల్ వంతెనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. భారీ వర్షాలు కురిసినప్పుడు రాకపోకలకు చాలా బాధలు పడుతున్నాం.

– సెనావత్ దుర్గాదాస్, గుడితండా

పశుపోషణలో యాజమాన్య పద్ధతులపై అవగాహన

బాన్సువాడ రూరల్: సంగోజీపేట్‌లో బుధవారం పద్మపాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధులు రాయల భూపతి పశుపోషణ, యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. పశువులకు వచ్చే గాలికుంటు, గర్భకోశ వ్యాధుల నివారణ టీకాల గురించి వివరించారు. పాల దిగుబడి పెరగడానికి నాణ్యమైన గ్రాసం ఎంతో ముఖ్యమని, దీనికోసం లూజర్న్, అజోల్ల, సూపర్నెయర్ మిక్సర్‌లను పశువులకు అందించాలన్నారు. రైతులు బాలరాజు, సురేష్‌గౌడ్, షాబోద్దీన్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.



సదస్సుకు హాజరైన రైతులు

బాధ్యతల స్వీకరణ

జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో బుధవారం నూతనంగా ఎంఈవోలు బాధ్యతలు స్వీకరించారు. వారికి స్థానిక సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ప్రతి రోజు విధులకు హాజరుకావాలని సూచించారు. ఏదైనా సమస్యలుంటే విద్యార్థుల తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

– సాక్షి నెట్‌వర్క్



రామారెడ్డి ఎంఈవో ఆనంద్‌రావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది



భిక్కనూరు ఎంఈవో రాజగంగారెడ్డికి..



మహమ్మద్ నగర్ ఎంఈవో అమర్‌సింగ్‌కు..







గాంధారి ఎంఈవో శ్రీహరికి.., మాచారెడ్డి ఎంఈవో దేవేందర్, బిచ్కుంద ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి



దోమకొండ ఎంఈవోగా.. విజయ్‌కుమార్



లింగంపేట ఎంఈవోగా .. షౌకత్



పెద్దకొడప్‌గల్ ఎంఈవోగా.. ప్రవీణ్ కుమార్



నస్రుల్లాబాద్ ఎంఈవోగా.. చందర్

పండిత్ దీన్‌దయాళ్‌కు ఘన నివాళులు



లింగంపేటలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు,



ఎల్లారెడ్డిలో..

జిల్లాలో బీజేపీ నేత పండిత్ దీన్‌దయాళ్ జయంతిని బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను నేతలు కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



తాడ్వాయి మండల కేంద్రంలో..

అగ్ని ప్రమాదాలపై అవగాహన



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తిమ్మారెడ్డి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అగ్నిమాపక సిబ్బంది బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖాధికారి కిష్టయ్య, సిబ్బంది వినోద్, హరిబాబు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు వారికి అనుకూలంగా ఉన్న కోర్సులను ఎంచుకొని వాటిలో ప్రావీణ్యత సాధించాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ చంద్రకాంత్, అధ్యాపకులు శంకరయ్య, ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్లు కృష్ణకాంత్, సిద్ధు, గంగారెడ్డి ఉన్నారు.

సమస్యలు తెలియజేయాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి): ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలను తెలియజేయాలని ఎంఈవో రామస్వామి కోరారు. తాడ్వాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాల హెచ్ఎంలు, టీచర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమస్యలపై చర్చించారు. హెచ్ఎం కల్యాణి, నోడల్ ఆఫీసర్ రమేశ్, ఆర్‌పీఎస్ సురే ష, ఐఈఆర్‌పీఎస్ స్వప్న, మౌనిక, సీఆర్పీలు పాల్గొన్నారు.

బోరు డ్రిల్లింగ్ ప్రారంభం

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి 10వ వార్డు పరిధిలో గల కురుమ సంఘం వద్ద బుధవారం రాత్రి బోర్ డ్రిల్లింగ్ పనులను మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉరుదొండ వనిత ప్రారంభించారు. కార్యక్రమంలో కామారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్, వీడీసీ అధ్యక్షుడు మర్కంటి స్వామి, నీలం వెంకటి, మాజీ ఉప సర్పంచ్ నాగ్ల రాజేందర్, నాగ్ల రాజయ్య పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం



సదాశివనగర్(ఎల్లారెడ్డి): తిర్మన్‌పల్లిలో బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్య నాయక్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా సంగ్య నాయక్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మార రమేశ్ రెడ్డి, మండలాధ్యక్షుడు జూకంటి సంగారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు లింగాగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



భిక్కనూరులో పంట పొలాలను పరిశీలిస్తున్న ఏవో రాధారెడ్డి



భవానిపేటలో నేలకొరిగిన వరిని పరిశీలిస్తున్న అధికారులు

భిక్కనూరు: మండలంలో వరి పంటకు కాండం తొలుచు పురుగు ఆశించిందని నివారణకు చర్యలు చేపట్టాలని భిక్కనూరు ఏవో రాధారెడ్డి అన్నారు. బుధవారం ఆమె వివిధ రకాల పంటలను పరిశీలించారు. వరి పిలక దశలో ఉన్నట్లయితే 4జీ గుళికలను ఎకరాకు ఎనిమిది కిలోల చొప్పున వినియోగించాలన్నారు. ఆమె వెంట ఏఈవో వినోద్‌గౌడ్ ఉన్నారు.

లింగంపేట: భవానిపేట శివారులో నేలకొరిగిన వరి పంటలను బుధవారం మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ పరిశీలించారు. మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురియడంతో వరి పంట నేలవాలింది. దీంతో వ్యవసాయాధికారి పంటలను పరిశీలించి నష్టం అంచనా వేశారు. పంట నష్టం నివేదికను జిల్లా అధికారులకు పంపనున్నట్లు అధికారి తెలిపారు. ఏఈవో అమీర్, రైతులు నారాయణ, సాయిలు, సుభాష్, బలరాం, లక్ష్మణ్ తదితరులున్నారు.



బీబీపేటలో రైతులతో మాట్లాడుతున్న ఏఈవో రాఘవేంద్ర

ఎండు తెగులుతో జాగ్రత్తగా ఉండాలి

బీబీపేట: వాతావరణ మార్పుల వల్ల వరిలో బాక్టీరియా ఆకు ఎండు తెగులు సోకుతుందని వాటితో రైతులు జాగ్రత్తగా ఉండాలని ఏఈవో రాఘవేంద్ర అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వరి పొలాలను పరిశీలించి ఆయన రైతులతో మాట్లాడారు. ఎండు తెగులు నివారణకు పలు సూచనలు, సలహాలిచ్చారు.

ఆర్థిక అక్షరాస్యత అవసరం



బాన్సువాడ రూరల్: జీవితంలో ఎలాంటి ఆర్థిక సమస్యలు లేకుండా ముందుకు సాగాలంటే ఆర్థిక అక్షరాస్యత ఎంతో అవసరమని ఎంపీవో సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం బుడిమి జీపీలో డ్వాక్రా మహిళలకు నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సును సందర్శించి మాట్లాడారు. బ్యాంకులు ఇచ్చే రుణాలు తీసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. ఏపీయం పద్మ, పంచాయతీ కార్యదర్శి రాజు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలి



భిక్కనూరు: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులందరికి షరతులు లేకుండా రుణమాఫీ పథకాన్ని వర్తింపజేయాలని అంతంపల్లి సింగిల్ విండో సభ్యులు తీర్మానించారు. బుధవారం సింగిల్ విండో చైర్మన్ వలకొండ వెంకటరెడ్డి అధ్యక్షతన పాలకవర్గం సభ్యులు సమావేశమయ్యారు. ఈ మేరకు తీర్మానం ప్రతిని సీఎం రేవంత్‌రెడ్డికి పంపించారు. విండో వైస్ చైర్మన్ రాజిరెడ్డి, సీఈవో శ్రీనివాస్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

రైతులకు సేవ చేయడం అదృష్టం

భిక్కనూరు: రైతులకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. ఆయన బుధవారం భిక్కనూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన పాత రాజు, వైస్ చైర్మన్‌గా నియమితులైన స్వామిలకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టకాలంలో పార్టీకి సేవ చేసిన వారికి గుర్తింపు లభించిందన్నారు. కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడ బల్యాల సుదర్శన్, మాజీ ఎంపీపీ గాలిరెడ్డి, నేతలు అంకం రాజు,ఎల్లంరెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాన్ని అందజేస్తున్న షబ్బీర్‌అలీ

భారతీయ కిసాన్ సంఘ్ కార్యవర్గాల ఏర్పాటు

లింగంపేట(ఎల్లారెడ్డి): మాలోత్ తండాకు చెందిన భారతీయ కిసాన్ సంఘ్ కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నట్లు సీజీఆర్ఎఫ్ సభ్యుడు రాజాగౌడ్ తెలిపారు. అధ్యక్షుడిగా మాలోత్ మోహన్, ఉపాధ్యక్షులుగా కొర్ర మోహన్, గణేష్, ప్రధాన కార్యదర్శిగా మాలోత్ సర్దార్, సహాయ కార్యదర్శిగా సక్క, సలహాదారులుగా శ్రీనివాస్, దాక్యా, చందర్‌తో పాలు పలువురిని ఎన్నుకున్నట్లు తెలిపారు.

దోమకొండ కార్యవర్గం..

దోమకొండ: భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షుడిగా పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడిగా నేతుల రాజేందర్ యాదవ్, కార్యదర్శిగా పుర్ర బాపురెడ్డి, కోశాధికారిగా బట్టు రాజు, సలహాదారులుగా పున్న రాములు, బొరెడ్డి భూపతిరెడ్డి, నేతుల మల్లేషం, కార్యవర్గ సభ్యులుగా నగరం నర్సింలు, నిమ్మ మాణిక్యం, ముదాం సాయిలు, కూర రాజేశం, కామిండ్ల రాజు, గజ్జెల రవి, తదితరులను ఎన్నుకున్నారు.

తాండూర్ కార్యవర్గం..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): తాండూర్ భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షుడిగా కమ్మరి నందకిషోర్, ఉపాధ్యక్షులుగా బేగరి లింగం, వడ్ల రాజశేఖర్, ధన్నారం మహిపాల్‌రెడ్డి, కార్యదర్శిగా అచ్చనపల్లి రమేష్, సలహాదారులుగా వేముల సంగయ్య, సి.నాగేశ్వర్‌రెడ్డి, పడమటి దుర్గేష్, బోర్రోల రామానుజం, బైండ్ల శంకరయ్యలను నియమించారు. వీరితోపాటు మరో 12 మంది రైతులను సభ్యులుగా చేర్చారు.

సదాశివనగర్ పరిధిలో..

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని ఉత్తునూర్, తిమ్మోజీవాడి, కల్వరాల్ గ్రామాల్లో బుధవారం భారతీయ కిసాన్ సంఘ్ గ్రామ నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండలాధ్యక్షుడు కొప్పుల నర్సారెడ్డి, జిల్లా బాధ్యులు ఏనుగు లక్ష్మారెడ్డిలు తెలిపారు. ఉత్తునూర్ గ్రామ బీకేఎస్ అధ్యక్షుడిగా మోతె మల్లయ్య, ఉపాధ్యక్షుడిగా చిన్న వీరన్న, కార్యదర్శిగా సాకలి మహేశ్, సహ కార్యదర్శిగా కొత్తగొల్ల శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. అలాగే తిమ్మోజివాడిలో గురుడు సంజీవరెడ్డి, బి.రాజు, అశోక్, శంకర్, కల్వరాల్‌లో మేడి బాల్‌రెడ్డి, నర్సారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డిలను ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బీబీపేట/భిక్కనూరు/మాచారెడ్డి/దోమకొండ: బీబీపేట, భిక్కనూరు, మాచారెడ్డి, దోమకొండ మండలాలల్లో బుధవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బీబీపేటలో 33 మందికి, భిక్కనూరులో 75 మందికి, మాచారెడ్డిలో 43 మందికి, దోమకొండలో 44 మందికి చెక్కులను ఎమ్మెల్యే అందించారు.



బీబీపేటలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

క్లుప్తంగా

కంటి పరీక్షలు

భిక్కనూరు: కాచాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కంటి వైద్యుడు రవీందర్‌పటేల్ బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులను అందజేశారు. కండ్ల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

క్రీడల్లో ప్రతిభ కనబర్చాలి



బాన్సువాడ: క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ఆకాంక్షించారు. బుధవారం బాన్సువాడ మినీ స్టేడియంలో బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాలకు చెందిన అండర్–14, అండర్–17 ఖోఖో పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి చైర్మన్ మాట్లాడారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి బాన్సువాడలో మినీ స్టేడియాన్ని నిర్మించారని తెలిపారు. విద్యతో పాటు క్రీడలు చాలా అవసరమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎజాస్, ఖలేక్, హకీం, నర్సగొండ, నార్ల ఉదయ్, వ్యాయమ ఉపాధ్యాయులు ప్రేమ్, అనీల్, సురేందర్, తారచంద్ ఉన్నారు.

చెత్తను పంచాయతీ ట్రాక్టర్‌లోనే వేయాలి



బాన్సువాడ రూరల్: గ్రామస్తులు తడి, పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రాక్టర్‌లోనే వేయాలని బాన్సువాడ ఎంపీడీవో బషీరుద్దీన్ అన్నారు. బుధవారం ఆయన ఎంపీవో సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి బుడిమి గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛతా ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం పద్మావతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి, ఈజీఎస్ ఏపీవో గంగాధర్ పాల్గొన్నారు.

పోచారం పరామర్శ

బాన్సువాడ: పట్టణంలోని పాత బాన్సువాడలో ర్యాల సాయిరెడ్డి(85) మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని బుధవారం వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. సాయిరెడ్డితో తనకు ఉన్న పరిచయాన్ని గుర్తు చేశారు. మృతుడు సాయిరెడ్డి కుమారుడు పెద్ద మల్లారెడ్డి డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి వద్ద పీఏగా పని చేస్తున్నారు. చిన్న కుమారుడు వెంకట్‌రెడ్డి సైంటిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అంజిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

కఠినంగా శిక్షించాలి



ఎల్లారెడ్డి: కామారెడ్డి జీవదాన్ పాఠశాలలో చిన్నారిపై దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని పలు పార్టీల నాయకులు బుధవారం ఆర్డీవో మన్నె ప్రభాకర్‌కు వినతిపత్రం అందించారు. ఆరేళ్ల చిన్నారిపై దాడికి పాల్పడిన పీటీని కఠినంగా శిక్షించేలా చర్యలను తీసుకోవాలని వారు విన్నవించారు. ఎంఐఎం నాయకులు రజాక్, ఎంఆర్‌పీఎస్ నాయకులు పద్మారావు తదితరులున్నారు.

ఫిజియోథెరపి క్యాంపు

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి భవిత కార్యాలయంలో బుధవారం ఫిజియోథెరపి క్యాంపు నిర్వహించారు. అంగవైకల్యం గల చిన్నారులకు ఫిజియోథెరపి వైద్యులు అరుణ్ వైద్య పరీక్షలు చేశారు. అనంతరం ఫిజియోథెరపి వ్యాయామాలను చిన్నారులతో చేయించారు. సిబ్బంది వెంకటేశం, శివకుమార్ తదితరులున్నారు.

పోషణ్ అభియాన్

కామారెడ్డి రూరల్: ఆరోగ్య సమాజమే లక్ష్యంగా పోషకాహారంపై అందరికీ అవగాహన కల్పించేందుకు పోషణ్ అభియాన్‌ను నిర్వహిస్తున్నామని అంగన్‌వాడి టీచర్లు సీహెచ్ శోభారాణి, సుజాతలు పేర్కొన్నారు. బుధవారం క్యాసంపల్లి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సామూహిక సీమంతాలు, అన్నప్రాశనలు చేశారు.

ఎయిడ్స్‌పై అవగాహన

కామారెడ్డి రూరల్: చిన్నమల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం వైఆర్‌జీకేర్ లింకు వర్కర్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లింకు వర్కర్ స్కీం ఉమ్మడి జిల్లా డీఆర్‌పీ గర్గాస్ సుధాకర్ మాట్లాడుతూ.. హెచ్ఐవీ లక్షణాలు, నివారణ మార్గాలు, వచ్చినవారికి ప్రభుత్వం అందిస్తున్న ఏఆర్‌టీ మందుల గురించి వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిరెడ్డి, ఉపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, రామకృష్ణ, నర్సిరెడ్డి, లింకు వర్కర్ బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నేడు, రేపు కబడ్డీ ఎంపికలు

కామారెడ్డి రూరల్: గర్గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు, శుక్రవారాల్లో అండర్–14–17 బాలబాలికల కబడ్డీ జోన్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ హీరాలాల్, వ్యాయామ ఉపాధ్యాయుడు నోముల మధుసూదన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్–14 బాలుర విభాగంలో 51 కిలోలలోపు, అండర్ 14– బాలికల విభాగంలో 48 కేజీలలోపు, అండర్–17 బాలుర విభాగంలో 55 కిలోలలోపు, అండర్–17 బాలికల విభాగంలో 55 కిలోలలోపు బరువు ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. అర్హులైనవారు ఒరిజినల్ బోనఫైడ్ సర్టిఫికెట్‌తో గురువారం ఉదయం 9 గంటలకు గర్గుల్ స్కూల్‌లో రిపోర్ట్ చేయాలని, ఇతర వివరాలకు 94942 59901 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ఉపాధి అవకాశాలపై అవగాహన

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని పీజేఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో బుధవారం టాస్క్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ అంశంపై అవగాహన కల్పించారు. కళాశాల చైర్మన్ గురువేందర్ రెడ్డి, టాస్క్ శిక్షకురాలు హిమబిందులు సాంకేతిక యుగంలో ఉపాధి అవకాశాలు ఎలా పొందాలో వివరించారు. ప్రిన్సిపల్ విజయ్ కుమార్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ కృష్ణప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'కారుణ్య నియామకాలు చేపట్టాలి'



లింగంపేట: కారుణ్య నియామకాలు చేపట్టి తమ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని 55 ఏళ్లు నిండిన గ్రామ రెవెన్యూ సహాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై బుధవారం లింగంపేట డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. కారుణ్య నియామకాలు చేపట్టి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో విజయ్, బాలరాజు, సంగయ్య, సాయిలు, దుర్గయ్య, భూషయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలి

రామారెడ్డి: ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రభు కిరణ్ అన్నారు. బుధవారం రామారెడ్డి ప్రభుత్వ దవాఖాన, అన్నారం ప్రభుత్వ ఆస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారి సురేష్, డాక్టర్ మానస, హెచ్ఈ జార్జ్, భీమ్, తదితరులు పాల్గొన్నారు.

అవార్డు ప్రదానం



రాజంపేట: ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ బెస్ట్ పెర్ఫార్మెన్సు అవార్డును రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామానికి చెందిన బాణాల వనితారెడ్డి బుధవారం అందుకున్నారు. హైదరాబాద్‌లోని గ్రాండ్ మినర్వా హోటల్‌లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ఈ అవార్డును సినీ నటుడు ప్రదీప్ చేతుల మీదుగా అందుకున్నారు.